# ప్రగతిపై మాట్లాడేహక్కు బీఆర్ఎస్‌కే సొంతం

- ఎమ్మెల్యే బండ్ల తనయుడు సాకేత్‌రెడ్డి

ధరూరు, నవంబర్ 3 : పల్లెకు వెళ్లి ప్రగ తిపై ప్రజలతో పలకరించి మాట్లాడే ద మ్ము బీఆర్ఎస్ నాయకులకు కేసీఆర్ ఇచ్చిన గిఫ్ట్ అని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాకేత్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశమై పల్లె పలకరింపు కార్య క్రమంపై సమీక్ష నిర్వహిం చారు. పార్టీ కార్యాల యంలో సమా వేశమై నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. మనకు అతితక్కువ సమయం మాత్రమే వున్నదన్నారు. పల్లెలకు వెళ్లి ప్రజలతో మమేకమై మన కారు గుర్తును పరిచయం చేసి గెలిపిం చడమే మన ముందున్న అతి పెద్దబాధ్యత అని తెలిపారు. పల్లెలో ప్రగతి పంచాం, ప్రతి ఇంటిలో, పతి వీధిలో కేసీఆర్ కారు గుర్తుకు ప్రత్యేకమైన బ్రాండ్ వుంది. దాన్ని కొంచెం మనం వివరిస్తే ఎన్నికల్లో భారీ మెజార్టీ ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ దౌలన్న, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యక్షుడు భరత్, కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్ స్మాట్, నాయకులు డీఆర్ శ్రీధర్, శ్రీనివాస్‌రెడ్డి, వేంకటేశ్వర్‌రెడ్డి, రాజారెడ్డి, రామన్న, కుర్వ శ్రీనువా సులు, అబ్రహాం, చిరు, సత్యన్న, మహేశ్, ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.



ధరూరులో పల్లె పలకరింపు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బండ్ల సాకేత్‌రెడ్డి



కరపత్రాలను విడుదల చేస్తున్న వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

### సీఎం సభను జయప్రదం చేద్దాం

ధరూరు, నవంబర్ 3 : స్వరాష్ట్ర సాధకుడు, సబ్బండ ప్రజల సంక్షేమ ప్రధాత, రైతును రాజును చేసిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు భారీఎత్తున తర లిరావాలని మండల వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి పిలుపుని చ్చారు. మరో సారి కారే రావాలి, మళ్ళీ సారె గెల వాలి, మళ్ళీ మనకు కృష్ణన్న ఎమ్మెల్యే కావాలి అనే నినాదంతో ఈనె 6న గద్వాలలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు భారీగా జనసమీకరణ చేయాలని మండల ముఖ్య నాయకులకు కార్యకర్తలకు పిలు పునిచ్చారు. శుక్రవారం జాంపల్లి గ్రామంలో సర్పంచ్ గణపతి నివాసంలో సమావేశమై ప్రతిగ్రామం ఈనెల 6న గద్వాలలో ఉండేలా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శ్రమిద్దామని తెలిపారు. కార్య క్రమంలో ఎంపీటీసీ దౌలన్న, బీఆర్ఎస్ నాయకులు వేంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య, రాజారెడ్డి, వెంక టేశ నాయుడు, కుర్వ శ్రీని వాసులు, అబ్రహాం, రాఘువేం ద్రరెడ్డి, బండ్ల విజయ్, మార్కెట్‌డైరెక్టర్ కర్రెప్ప, రవి పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయ పరిశీలకుడిని కలిసిన ఆబ్కారీశాఖ అధికారులు



వ్యయ పరిశీకులడికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అబ్కారీశాఖ అధికారులు

గద్వాల అర్బన్, నవంబర్ 3 : సాధారణ ఎన్నికల నేప థ్యంలో భాగంగా జిల్లాకు వ్యయ పరిశీలకులుగా సమీర్‌కు మార్ ఝూ శుక్రవారం నియమిం చడంతో ఆబ్కారీశా ఖోడల్ అధికారి శ్రీనివాస్, అబ్కారీశాఖ సీఐలు గోపాల్, హన్మ నాయక్ శుక్రవారం జెన్‌కో వసతిగృహంలో మార్య దపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ క్రమంలో ఎన్నికల దృష్టిలో ఉంచుకొని మద్యం సరఫరాపై పటిష్టమైన నిఘా ఉంచాలని, అక్రమ రవాణాపై పూర్తిస్థాయిలో దృష్టి సారిం చాలని సూచిం చారు. కార్య క్రమంలో అబ్కారీశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

### మద్యం నిల్వలపై సమాచారం అందించాలి

గద్వాల అర్బన్, నవంబర్ 3 : గద్వాల ఆబ్కారీ సర్కిల్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా, ఎవరైనా అన ధికా రికంగా మద్యం నిల్వలు ఏర్పాటు చేసిన తక్షణమే ఆబ్కారీశాఖ కమిషనరేట్ ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్ 18004252523 కి సమాచారం అందించాలని సీఐ గోపాల్ శుక్రవారం ప్రక టనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో అయన తెలియజేస్తూ మద్యం కొనుగోలు చేసిన తర్వాత మద్యం ఏ రాష్ట్రానికి చెందినవో తెలుసుకోవడానికి విరిట్ యాప్ ద్వారా తెలుసుకొవచ్చని సూచిం చారు.

### ఆలయాలను దర్శించుకున్న ఎన్నికల పరిశీలకుడు



ఆలయంలో సమీర్ కుమార్ ఝూ

అలంపూర్, నవంబర్ 3 : జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సమీర్ కుమార్ ఝూ ఐఆర్ఎస్ శుక్రవారం రాత్రి అలంపూరు జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకున్నారు.వారికి ఆలయ పాలక మండలి చైర్మన్ చిన్న కృష్ణయ్యానాయుడు అర్చకులతో కలిసి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయ ఆలయాల్లో వారు మహా మంగళహారతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట ఎన్నికల రిటర్నింగ్ అధికారిణీ చంద్రకళ,అసీస్టేంట్ రిటర్నింగ్ అధికారిణీ మంజుల,డీటీ వేణుగోపాల్ రెడ్డి,శ్రీవాణి ,భరత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

### జూరాలకు స్వల్ప వరద

ధరూరు, నవంబర్ 3 : జూరాల ప్రాజెక్ట్‌కు స్వల్ప వరద ప్రవాహం ఎగువ నుంచి వస్తూనే వుంది. ఇన్‌ఫ్లో 2000 క్యూసెక్కులు వస్తుండగా, నెట్టెం పాడు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 920 క్యూసెక్కులు, కుడి కాలువకు 731 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం 2520 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ప్రవాహం నమో దైంది. ప్రాజెక్ట్ పూర్తి నీటిమట్టం 6.477టీఎం సీల నీటి మట్టానికి ప్రస్తుతం 2.740 టీఎం సీల నీటి మట్టం ప్రాజెక్టులో కల్గి వున్నది.

### పట్టుబడిన నగదు అప్పగింత

-ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, నవంబర్ 3 : ఎన్నికల కోడ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులలో తనిఖీలు చేపట్టే క్రమంలో గురు వారం సీజ్ చేసిన రూ.3,22,500 నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీ సభ్యులకు అప్పగిం చినట్లు ఎస్పీ రితిరాజ్ శుక్ర వారం ప్రక టనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో పోలీసుల తనిఖీలో పట్టుబడిన నగదును శుక్ర వారం విచా రించి తిరిగి వ్యక్తులకు అప్పగిం చినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలో ఉన్నం దున జిల్లా పరిధిలో ఎవ రైనా రూ. 50వేల మించి తీసుకెళ్ల కూడదని సూచిం చారు. ఒక వేళ పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకెళ్తే అందుకు సంబం ధించిన రశీదులు, పత్రాలు వాటి వివ రాలు వెంట పెట్టుకొని వెళ్లాలని సూచిం చారు.

### ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గట్టు, నవంబర్ 3 : ఈనెల 6వ తేదీ జిల్లా కేంద్రం మార్కెట్‌యార్డు సమీపంలో నిర్వహించే సీఎం ప్రజా ఆశీర్వాద సభకు పెద్దఎత్తున ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, బలిగేర సర్పంచ్ బాసు హనుమంతు కోరారు. ఈ నేపథ్యంలో జన సమీకరణ కోసం వారు మండలంలోని ఆలూరు, రాయాపురం, పెంచికలపాడు తదితర గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. సభ గోడపత్రికలను విడుదల చేశారు.

### ఆర్టీసీ ప్రయాణం సురక్షితం

గద్వాలఅర్బన్, నవంబర్ 3: ఆర్టీసీ బస్సులో ప్రయా ణించే వారు సుర క్షితమైన ప్రాంతాలకు చేరు తారని డిపో మేనేజర్ శుక్ర వారం ప్రకటనలో పేర్కొన్నారు. అయ్యప్పస్వామి భక్తులకు బస్సులను స మకూరుస్తున్నట్లు తెలిపారు. ఇటీవల 700 పైగా కొత్త సూపర్‌లగ్జరీ బస్సులను కొనుగోలు చేసిందన్నారు. కార్తీక మాసం నవంబర్, డిసెంబర్, జనవ రి నెలలో అ య్యప్పస్వామిని దర్శిం చుకు నేందుకు శబరిమలకు వెళ్తారన్నారు. బస్సుఅద్దెకు బుక్ చేసుకున్న వారికి బస్సులో అయిదు మందికి ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. అలాగే ఒకటి కం టే ఎక్కువ బస్సులను బుక్ చేసుకున్న వా రికి ప్రయా ణానికి రోజుకు రూ.300 పారితోషికం ఇవ్వనున్నట్లు తెలిపారు. భక్తులకు ఆర్టీసీ అందించే ఈ అవకా శాన్ని సద్విని యోగం చేసుకో వాలని సూచిం చారు.

### ఇష్టానుసారంగా వైద్యం చేస్తే క్రిమినల్ కేసులే..

గద్వాల అర్బన్ నవంబర్ 3 : గ్రామీణ వైద్యులు ఇష్టానుసారంగా రోగులకు వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్దప్ప పేర్కొన్నారు. గురువారం గట్టు, ధరూర్, కేటీదొడ్డి పరిధిలోని అయా గ్రామాల్లో వైద్యాధికారులు తనిఖీ నిర్వహించి నియమ నిబంధనలు పాటించని గ్రామీణ వైద్యుల క్లీనిక్‌ల గుర్తించినట్లు తెలిపారు. వారికి శుక్రవారం జిల్లా కేంద్రంలోని వైద్య అరోగ్యశాఖ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ వైద్యులు రోగులపై స్థాయికి మించి వైద్యం చేస్తున్నారని, అలా చేయడంతో కొన్ని సందర్భాల్లో రోగులు తీవ్ర అస్వస్థకు గురవుతున్నట్లు అరోపించారు. డాక్టర్ పట్టా పొందిన డాక్టర్లతో రోగులు చూపించుకొవాలని, ఏమి తెలియని గ్రామీణ వైద్యులతో చికిత్స తీసుకుంటే ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే గ్రామీణ వైద్యులు స్థాయికి మించి వైద్యం చేస్తే మాత్రం సహించేది లేదు, అధికారులు అవగాహన కల్పించిన వారిలో మార్పు రాకుంటే మాత్రం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా సందర్భాల్లో ప్రథమ చికిత్సనే చేయాలని అవగాహన కల్పిస్తున్న కూడా అధికారుల మాటలు బేఖతరు చేస్తున్నట్లు మండిపడ్డారు. ఇప్పటి నుంచి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘ 1 ’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

**BUSINESS OFFER**

★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**KIDNY STONES**

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**ప్లాటు అమ్మబడును**

భగీరథ కాలనీ రోడ్ నెంబర్ 7/B, తూర్పు ఫేసింగ్ కల్గిన 200 గజముల ప్లాటు అమ్మకమునకు కలదు. కాంపౌండ్ వాల్ కట్టి, గేటు పెట్టబడి ఉంది.
* క్లియర్ టైటిల్ * స్పాట్ రిజిస్ట్రేషన్
సంప్రదించాల్సిన ఫోన్ నెం.
6301465612
No brokers please, genuine parties may contact.

**PLOT FOR SALE**

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794